క్లుప్తంగా

అక్కెపల్లిలో మాజీ ఎంపీ వివేక్ పర్యటన



ప్రజలతో మాట్లాడుతున్న వివేక్ వెంకటస్వామి

చెన్నూర్‌రూరల్: మండలంలోని అక్కెపల్లి గ్రామంలో సోమవారం మాజీ ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్ వెంకటస్వామి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పోడు భూములకు పట్టాలు ఇస్తామని నమ్మించి, సర్వే చేయించి, సాగు చేసుకునే సమయానికి అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారని రైతులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఆయన వెంట బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, చెన్నూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి అందుగుల శ్రీనివాస్, పెద్దపల్లి కో కన్వీనర్ నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్, నియోజకవర్గ కన్వీనర్ అక్కల రమేష్, చెన్నూర్ పట్టణ అధ్యక్షుడు సుశీల్‌కుమార్, కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నెన్నెల: మండల కేంద్రంలోని కుమ్మరివాగు నుంచి సోమవారం ఇసుక అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై శ్యాంపటేల్ తెలిపారు. నందులపల్లికి చెందిన రెండు, నెన్నెలకు చెందిన ఒక ట్రాక్టర్ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుండగా పట్టుకొని, పోలీస్‌స్టేషన్‌కు తరలించి, తదుపరి చర్యల కోసం తహసీల్దార్‌కు అప్పగించామని ఎస్సై తెలిపారు. వాగుల నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. ట్రాక్టర్లు సీజ్ చేస్తామని, ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

డీఈవోకు ఫిర్యాదు

మంచిర్యాలఅర్బన్: కేజీబీవీ తాండూర్ స్పెషల్ ఆఫీసర్ వ్యక్తిగత పనులు చేయకుంటే ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపిస్తూ నాన్‌టీచింగ్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాల డీఈవోకు వినతిపత్రం సమర్పించారు. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు తిరుపతితో పలువురు పాల్గొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డీఈవో యాదయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంవీ డ్రైవర్ పోస్టులు భర్తీ చేయాలి

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ డివిజన్‌లో ఖాళీ ఉన్న ఎంవీ డ్రైవర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని హెచ్‌ఎంఎస్ బ్రాంచ్ కార్యదర్శి తిప్పారపు సారయ్య, కేంద్ర ఉపాధ్యక్షుడు అనిల్‌రెడ్డి జీఎం సంజీవరెడ్డిని కోరారు. సోమవారం వారు జీఎంను కలిసి వినతిపత్రం సమర్పించారు. 2021లో ఈపీ ఆపరేటర్స్, ఎంవీ డ్రైవర్ ఖాళీలను భర్తీ చేయడం కోసం నోటిఫికేషన్ విడుదల చేశారని, తరువాత కేవలం ఈపీ ఆపరేటర్స్ సెలక్షన్ చేసి పోస్టింగ్ ఇచ్చారని, కానీ ఎంవీ డ్రైవర్లను ఇంకా భర్తీ చేయలేదన్నారు.

కలెక్టరేట్ ఏవోకు వినతి

మంచిర్యాలఅగ్రికల్చర్: ఇతర కులస్తుల అభివృద్ధికి చేయుతనిచ్చే విధంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లుగానే ప్రభుత్వం మున్నూరుకాపు కులస్తుల అభివృద్ధికి కూడా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని జిల్లా మున్నూరుకాపు సంఘం నాయకులు సోమవారం కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మున్నురుకాపు నాయకులు పాల్గొన్నారు.

'అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి'

మందమర్రిలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధి లేమూరు శివారులోని శ్రీవనం రిసార్ట్స్ అండ్ ఫాంల్యాండ్స్‌పై చర్యలు తీసుకోవాలని, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఎంపీ. గుణ డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఏవోకు వినతిపత్రం సమర్పించారు. అధికారులు విచారణ జరిపించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

కాసిపేట: మండలంలోని సోనాపూర్ మండల ప్రాథమిక పాఠశాలలో సోమవారం 'మన ఊరు-మనబడి' పనులు పూర్తి కాగా పాఠశాలను, దేవాపూర్‌లో మహిళ సమాఖ్య భవనాలను బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ప్రారంభించారు. గట్రావుపల్లి, మద్దిమాడ గ్రామపంచాయతీల్లో రూ.20లక్షలతో నిర్మించే గ్రామపంచాయతీ భవనాలు, దేవాపూర్‌లో సీసీ రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రం, సైడ్ డ్రైన్ పనులకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. దేవాపూర్‌లో హరితహారం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.

అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

తాండూర్: మండలంలోని మాదారం త్రీ ఇంక్లైన్ గ్రామంలో ఆదివారం రాత్రి భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

చోరీల పరంపర..!



- బెల్లంపల్లి మున్సిపాలిటీలో తాళం వేసి ఉన్న ఇళ్లే టార్గెట్‌గా దొంగతనాలు
- వారం వ్యవధిలో రెండిళ్లలో చోరీ
- చర్యలు తీసుకోవాలని ప్రజల వేడుకోలు

బెల్లంపల్లి: మున్సిపాలిటీలో దొంగతనాలు హడలెత్తిస్తున్నాయి. గుర్తు తెలియని వ్యక్తులు తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నారు. చోరీలు చేస్తున్న గుర్తు తెలియని వ్యక్తులు.. అందినకాడికి అపహరించుకుపోయి బాధితులకు దుఃఖాన్నే మిగిలిస్తున్నారు. వరుసగా దొంగతనాలకు పాల్పడుతూ, పోలీసులకు అగంతకులు సవాల్ విసురుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలో 34వార్డులు ఉండగా, వీటి పరిధిలో వన్‌టౌన్, టూటౌన్‌లు ఉన్నాయి. బజారు ఏరియా ప్రాంతం హన్మాన్ బస్తీని ఆనుకుని వన్‌టౌన్, కాల్‌టెక్స్ ఏరియాలో టూటౌన్‌లను ఏర్పాటు చేశాయి. కానీ ఆయా పోలీసుస్టేషన్‌ల పరిధిలో ప్రతి పదిహేను రోజులకోసారైనా గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనాలు చేస్తున్నారు. ఇంటి తాళం పగుల గొట్టి ఎంచక్కా ఇంట్లోకి వెళ్లి బీరువాను తెరిచి అందులో భద్రంగా దాచుకున్న బంగారం, వెండి ఆభరణాలు, నగదును పట్టుకెళ్తున్నారు. ఆనవాళ్లు దొరక్కుండా తగిన జాగ్రత్తలూ తీసుకుంటున్నారు. చోర కలలో ఆరితేరిన వ్యక్తులే ఇళ్లలో చొరబడి చాకచక్యంగా దోచుకెళ్తున్నట్లు పుర ప్రజలు చర్చించుకుంటున్నారు. స్టేషన్ రోడ్‌కాలనీ, కాల్‌టెక్స్ ఏరియా, హన్మాన్ బస్తీ, బజారు ఏరియా, అంబేద్కర్ నగర్, షంషీర్ నగర్, కన్నాల బస్తీ, టేకుల బస్తీ, సుభాష్‌నగర్, నెంబర్-2 ఇంక్లైన్ బస్తీ, తదితర ప్రాంతాలు దొంగతనాలకు నెలవుగా మారాయనే విమర్శలు వస్తున్నాయి.

ఇటీవల జరిగిన సంఘటనలు..

- మున్సిపాలిటీలోని హన్మాన్ బస్తీలో శుక్రవారం అర్ధరాత్రి దినసరి కూలి పనులు చేసుకుని జీవిస్తున్న కోట నాగరాజు అనే వ్యక్తి ఇంట్లో, గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగుల గొట్టి చోరీ చేశారు. ఇంట్లో ఉన్న బీరువాను తెరిచి అందులో ఉన్న 2తులాల బంగారం, 17తులాల వెండి ఆభరణాలు, రూ.30వేల నగదు అపహరించుకు వెళ్లారు.
- మున్సిపాలిటీ పరిధి హన్మాన్ బస్తీకి చెందిన భవన నిర్మాణ కార్మికుడు కొంక చంద్రశేఖర్ ఇంటికి తాళం వేసి ద్వారకా గ్రామంలో ఉన్న తోబుట్టువు ఇంట్లో జరిగే ఓ కార్యానికి వెళ్లగా ఆదివారం ఇంటి తాళం పగులగొట్టి ఉండటంతో చోరీ జరిగినట్లు ఇరుగు పొరుగు వారు సమాచారం ఇవ్వడంతో దొంగతనం జరిగిన వ్యవహారం వెలుగు చూసింది. ఈ ఘటనలో గుర్తు తెలియని వ్యక్తులు బీరువాలో ఉన్న రెండున్నర తులాల బంగారం, 34తులాల వెండి ఆభరణాలు, రూ.32వేలు నగదు పట్టుకెళ్లారు.

పగలు అన్వేషణ.. రాత్రిళ్లు చోరీ

ఎండాకాలం కావడంతో ఇంటికి తాళం వేసి ఇంటిల్లిపాది బంధువుల ఇళ్లకు, శుభకార్యాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్తుండడంతో, గుర్తు తెలియని వ్యక్తులు ఆ సమయాన్నే అనువుగా మల్చుకుంటున్నారు. చోరీ చేయడానికి వీలైన ఇళ్లను గుర్తించి సునాయాసంగా పని కానిచ్చేస్తున్నారు. ఇందుకోసం పగలు తాళం వేసి ఉన్న ఇళ్లను అన్వేషించి, రాత్రి పూట దొంగతనాలకు పాల్పడుతున్నట్లుగా తెలుస్తోంది. ఇటీవల జరిగిన చోరీలు కూడా ఇంచుమించు ఒకే రీతిన జరిగినట్లుగా స్పష్టమవుతోంది. ఏ ఇంటికి తాళం వేసి ఉందో, ఆ ఇంటిలోనే దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తులు కాకుండా, చోరీ చేయడంలో సిద్ధహస్తులైన స్థానికులే ఇళ్లలో చొరబడుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. పాత నేరస్తులపై సరైన నిఘా పెట్టకపోవడం, కొత్తగా వస్తున్న వ్యక్తులపై కన్నేసి ఉంచడంలో సరైన చిత్తశుద్ధిని ప్రదర్శించకపోవడంతో దొంగతనాలు పెట్రేగుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. మరోవైపు పెట్రోలింగ్ కూడా సరిగా జరగడం లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు. అర్ధరాత్రి వరకు యువకులు, గుర్తు తెలియని వ్యక్తులు బాహాటంగానే వీధుల్లో, గల్లీల్లో సంచరిస్తున్నా సరిగా పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా దొంగతనాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని పుర ప్రజలు కోరుతున్నారు.

రోజువారీగా పెట్రోలింగ్ చేస్తున్నాం

బస్తీల్లో రోజువారీగా పెట్రోలింగ్ చేస్తున్నాం. అనుమానిత వ్యక్తులపై నిఘా పెట్టి రోజువారీగా పర్యవేక్షిస్తున్నాం. గుర్తు తెలియని వ్యక్తులు సీసీ కెమెరాలు లేని మారుమూలల్లో ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు చేస్తున్నారు. ఇప్పటికే నలుగురు వ్యక్తులను పట్టుకుని కోర్టుకు పంపాం. సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు మరింతగా కలిసి రావాలి. దొంగతనాల నివారణకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం. చోరీలు చేసిన ఇళ్లలో ఫింగర్‌ప్రింట్‌లు సేకరించి అగంతకులను పట్టుకునే పనిలో ఉన్నాం. త్వరలోనే పట్టుకుంటాం.

– టి. శంకరయ్య, ఎస్‌హెచ్‌ఓ వన్‌టౌన్, బెల్లంపల్లి

స్వచ్ఛతలో సింగరేణీయులు ఆదర్శంగా ఉండాలి



మొక్కలు నాటుతున్న జీఎం, యూనియన్ నాయకులు

- మందమర్రి జీఎం మోహన్‌రెడ్డి

కాసిపేట: స్వచ్ఛతలో సింగరేణీయులు ఇతరులకు ఆదర్శంగా ఉండాలని, గనులు, కార్యాలయాలు, కాలనీలు శుభ్రంగా ఉంచాలని మందమర్రి ఏరియా జీఎం మోహన్‌రెడ్డి సూచించారు. మందమర్రి ఏరియా కాసిపేటలో సోమవారం ప్రకృతివనం వెనకవైపు స్వచ్ఛత పక్వాడాలో భాగంగా నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పరిసరాలు పరిశుభ్రతగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి సత్యనారాయణ, ఏజీఎం నాగరాజు, డీజీఎం ఐఈడీ రాజన్న, ఏఎస్‌వో రవీందర్, కాసిపేట గ్రూప్ ఏజెంట్ రాజేందర్, కేకే ఓసీ ప్రాజెక్టు అధికారి రమేష్, పీఎం శ్యాంసుందర్, ఫారెస్టు అధికారి రమణారెడ్డి, అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి



యోగాసనాలు వేస్తున్న యోగాగురువులు

పాతమంచిర్యాల: ఈ నెల 21న నిర్వహించే 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని యోగా గురువులు గుండ విజయ్‌కుమార్‌ఆర్య, శ్రీనివాసరెడ్డి, సుకుమార్, దామెర రాజయ్య, శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బాయ్స్ హైస్కూల్ నుంచి బెల్లంపల్లి చౌరస్తా వరకు సోమవారం ఉదయం వాక్‌ఫర్ యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 21న బాయ్స్ హైస్కూల్ మైదానంలో ఉదయం 6గంటల నుంచి 7.30నిమిషాల వరకు యోగా డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. యోగాగురువులు, చిన్నారులు, మహిళలు యోగాసనాలు వేస్తూ వాక్‌ఫర్ యోగా నిర్వహించారు.

బహిరంగ సభ ప్రదేశం పరిశీలన



గ్రౌండ్‌ను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

లక్సెట్టిపేట: స్థానిక ప్రభుత్వ కళాశాల మైదానంలో ఈ నెల 21న నిర్వహించే బహిరంగ సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ రానుండగా, ఆ ప్రదేశాన్ని రాష్ట్ర నాయకులు తమ్మినీడి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు రఘునాథరావు, స్థానిక సీఐ క్రిష్ణారెడ్డి, ఎస్సై లక్ష్మణ్ పరిశీలించారు. కార్యకర్తలు ఎటువంటి ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమావేశాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు రజనీష్, హరిగోపాల్, శివశంకర్ పాల్గొన్నారు.

డాంబర్ కంపెనీ పనులు ఆపాలని రైతుల వినతి

జైపూర్: మండలంని టేకుమట్లలో గల 583సర్వేనంబర్‌లో కోలిపాక రవి అనే వ్యక్తి డాంబర్ కంపెనీ పనులు చేపడుతున్నారని, తద్వారా పంట పొలాలు దెబ్బతింటాయని, పొలాలు కలుషితం కాకుండా డాంబర్ కంపెనీ పనులు నిలిపివేయాలని సోమవారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో రైతులు, ఎంపీటీసీ బడుగు రవి వినతిపత్రాన్ని అందజేశారు. 583లో రైతులు, 578, 577లో రైతుల వ్యవసాయ భూమికి దగ్గరగా ఎలాంటి పరిశ్రమలు కట్టడానికి అనుమతి ఇవ్వకుండా చూడాలని కోరుతూ వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బడుగు రవి, రైతులు మార్త బుచయ్య, మల్లేశ్, మధుకర్, సమ్మయ్య, సురేశ్, బలరాం, సతీశ్, రాజయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలు ఐక్యం కావాలి

జైపూర్: పద్మశాలీల హక్కుల సాధనకు ఐక్యం కావాలని అఖిల భారత పద్మశాలి సంఘం అనుబంధ పద్మశాలి మంచిర్యాల జిల్లా గౌరవ అధ్యక్షుడు గడ్డం సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్, సింగరేణి పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ చిలువేరు సదానందం, మంచిర్యాల టౌన్ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ హాజరయ్యారు. మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడుగా వేముల మల్లేశ్, ప్రధాన కార్యదర్శిగా దుస్స భూమన్న, ఉపాధ్యక్షులుగా అడిచర్ల రాజయ్య, ఇప్పలపెల్లి బాపు, కార్యదర్శులుగా రాజన్న, శ్రీనివాస్, ప్రచారకార్యదర్శులుగా వెంకటస్వామి, నరేశ్, కోశాధికారిగా చంద్రశేఖర్‌లతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా తెలిపారు.

రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



చెన్నూర్‌లో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బెల్లంపల్లి/మంచిర్యాలటౌన్/దండేపల్లి/కాసిపేట/తాండూర్/రామకృష్ణాపూర్/మందమర్రిరూరల్/చెన్నూర్: జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పలు చోట్ల సేవా కార్యక్రమాలు చేశారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ఇందుకోసం కార్యకర్తలందరూ కృషి చేయాలని కోరారు.

సంక్షిప్త వార్తలు

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

లక్సెట్టిపేట: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికులు సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఎంఈవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని, మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్, మధ్యాహ్న భోజన కార్మికులు కాంతమ్మ, రబియా, సత్తవ్వ, సునీత, లక్ష్మి, మల్లీశ్వరి, ఎల్లవ్వ, దేవమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

మంచిర్యాలఅర్బన్: నస్పూర్ మండలంలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో సోమవారం డీఈవో యాదయ్యకు వినతిపత్రం అందజేశారు.

ఏసీసీలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

మంచిర్యాలఅర్బన్: స్థానిక ఏసీసీ కాలనీలో త్రైత సిద్ధాంత-ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతిపై అవగాహన

లక్సెట్టిపేట: మండలంలోని సూరారం, శాంతాపూర్ గ్రామాల్లో గుల్లకోట హెల్త్ వెల్‌నెస్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, సీహెచ్‌వో రాముమూర్తి గర్భిణులకు అవగాహన కల్పించారు. సాధారణ డెలివరీలు, నైపుణ్యం కలిగిన గైనకాలజిస్టుల వివరాలను తెలియజేశారు.

దరఖాస్తు గడువు పెంచాలి

జన్నారం: బీసీ కులవృత్తుల వారికి ప్రభుత్వం ఇచ్చే లక్ష సాయం కోసం దరఖాస్తు గడువు పెంచాలని సోమవారం టీడీపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ కిషన్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రాజేశ్వర్, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

పల్లెల్లో హరితోత్సవం



మొక్క నాటుతున్న ఎమ్మెల్యే చిన్నయ్య



భీమిని: మొక్క నాటుతున్న డీఎల్‌పీఓ



జిల్లా కేంద్రంలో...



బెల్లంపల్లి బాలుర గురుకుల పాఠశాలలో...



కిష్టంపేటలో ర్యాలీ



తాండూర్‌లో...



మొక్క నాటుతున్న జెడ్పీసీఈవో నరేందర్



రామకృష్ణాపూర్: పాల్గొన్న అధికారులు, సిబ్బంది

సాక్షి నెట్‌వర్క్: తెలంగాణ రాష్ట్ర అవతరణ, దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఊరూరా హరితోత్సవం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొని మొక్కలు నాటారు. మహిళలు హరితహారంపై పలు రకాల ముగ్గులు వేశారు. గ్రామాల్లో హరితహారంపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రభుత్వం హరితహారం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని, మొక్కలు నాటడం వల్ల రాష్ట్రంలో 7శాతం పచ్చదనం పెరిగిందన్నారు. పచ్చదనం పెరగడం వల్ల కాలుష్యం తగ్గి, మనుషులకు ఇబ్బందులు తొలగిపోతాయని పేర్కొన్నారు. మానవ మనుగడకు మొక్కలు ఎంతో తోడ్పడుతాయని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పలు మండలాల్లో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. క్యాతనపల్లిలో మున్సిపల్ నర్సరీతో పాటు తెలంగాణ క్రీడాప్రాంగణంలో 450మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో బెల్లంపల్లిలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, చైర్‌పర్సన్ శ్వేత, వైస్ చైర్మన్ సుదర్శన్ పాల్గొనగా జిల్లా కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, చైర్మన్ రాజయ్య, వైస్ చైర్మన్ ముఖేశ్ గౌడ్ పాల్గొన్నారు. నస్పూర్‌లో మున్సిపల్ కమిషనర్ రమేశ్, చైర్మన్ ప్రభాకర్, వైస్ చైర్మన్ శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డి, క్యాతనపల్లిలో మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, చైర్‌పర్సన్ కళ, వైస్ చైర్మన్ సాగర్‌రెడ్డి, మందమర్రిలో జెడ్పీ సీఈవో, మున్సిపాలిటీ ప్రత్యేకధికారి నరేందర్, మున్సిపల్ కమిషనర్ రాజు పాల్గొన్నారు. జన్నారంలో ఎఫ్‌డీవో మాధవరావు, చెన్నూర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చన రాంలాల్‌గిల్డా, మున్సిపల్ కమిషనర్ గంగాధర్, హాజీపూర్‌లో లక్సెట్టిపేట ఎఫ్ఆర్‌ఓ నాగావత్‌స్వామి, ఎఫ్‌ఎస్‌ఓ అతావుల్లా, ఎఫ్‌బీఓ తిరుపతి, భీమినిలో డీఎల్‌పీఓ ఫణీందర్‌రావు, జైపూర్‌లో డిప్యూటీ రేంజర్ సాగరిక, భీమారంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు, దండేపల్లిలో డీఆర్వో పోచమల్లు పాల్గొన్నారు.



నెన్నెల: బహుమతులు అందిస్తూ..



జైపూర్‌లో...



వేమనపల్లిలో...



భీమారంలో...



ముల్కల్ల అటవీ శాఖ నర్సరీలో...



దండేపల్లి: మొక్క నాటుతున్న తహసీల్దార్



చెన్నూర్‌లో మినీట్యాంక్ బండ్‌పై..



విలేజ్ నస్పూర్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో...

ప్రతీ ఉద్యోగి మూడు మొక్కలు నాటాలి

- జీఎం సంజీవరెడ్డి



మొక్కలు నాటుతున్న జీఎం సంజీవరెడ్డి

శ్రీరాంపూర్: పచ్చదనాన్ని పెంచాలని శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆర్కే 7గనిపై హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం గని ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతీ ఉద్యోగి తనవంతు బాధ్యతగా కనీసం మూడు మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ అరవింద్‌రావు, ఏజెంట్ ఏవి రెడ్డి, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు సురేందర్ రెడ్డి, గని మేనేజర్ సాయిప్రసాద్, గ్రూప్ ఇంజినీర్ రాజా రవిచరణ్, ఆర్కే 5 గని మేనేజర్ అబ్దుల్‌ఖాదర్, నాయకులు పాల్గొన్నారు.

'ప్లాస్టిక్‌ను నిర్మూలిద్దాం'

శ్రీరాంపూర్: ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలిద్దామని జీఎం తెలిపారు. ఆర్కే 5 గని ఉద్యోగులు గని సమీపంలోని గుడిపల్లిలో ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన కల్పించారు. శ్రీరాంపూర్ ఓసీపీలో స్వచ్ఛత పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఓసీపీ పీఓ పురుషోత్తంరెడ్డి ఉద్యోగులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గని మేనేజర్ సుధీర్, ఇంజినీర్ చంద్రశేఖర్, రక్షణాధికారి శ్రీనివాస్, పిట్ సెక్రెటరీ శంకరయ్య, అధికారుల సంఘం ప్రతినిధి శ్యాంసుందర్ పాల్గొన్నారు.

కేకే-5గని విస్తరణ ప్రాజెక్ట్‌పై ప్రజాభిప్రాయ సేకరణ

మందమర్రిరూరల్: మందమర్రి ఏరియాలోని కేకే-5 భూగర్భ గని విస్తరణ ప్రాజెక్ట్ ఉల్లంఘన వర్గం కింద మంగళవారం సీఐఎస్‌ఎఫ్ యూనిట్ క్యాంప్ ఆఫీస్‌లో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందని ఏరియా జీఎం మోహన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు మండలంలోని ప్రజాప్రతినిధులు, ప్రజలు, యూనియన్ల ప్రతినిధులు, పర్యావరణ ప్రియులు హాజరై తమ అభిప్రాయాలు తెలుపాలని సూచించారు.